నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం 20
ఏప్రిల్ 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

## నేతల చూపు ......డీలర్ల వైపు ......



డీలర్ల షాపు ల దగ్గర సరుకులు ఇస్తున్న దృశ్యం (ఫైల్ ఫోటో )



వీధి వీధుల్లో రేషన్ సరుకులు ఇస్తున్న దృశ్యం (ఫైల్ ఫోటో )

**-ప్రజా పంపిణీ వ్యవస్థ మూల స్థంబాలు**
**-డీలర్ల ప్రచారం తో మేలు**
**-మంచి ధర పలుకుతున్న డీలర్లు**
**-వాలంటీర్లకు విరుగుడు డీలర్లు**

**నెల్లూరు ప్రతినిధి,మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్‌న్యూస్) ప్రతి పేదవానికి బియ్యం పంపిణీ చేసే డీలర్లు వారి తో మంచి సంభందాలు కలిగి ఉంటారనే భావనతో ఎన్నికల సమయం లో అన్ని రాజకీయ పార్టీ ల చూపు డీలర్ల మీద పడింది. ప్రతి నెల 1వ తేది నుంచి 17వ తేది వరకు బియ్యం సరఫరా చేసే డీలర్ల వలన లాభం ఉంటుందనే ఆశతో వారి తో రాజకీయం పార్టీ లు బేరసారాలకు తెరలేపుతున్నారు.**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో 1513రేషన్ షాపులు ఉన్నాయి. వీటి ద్వారా 7,33,520, రేషన్ కార్డు దారులకు బియ్యం సరఫరా జరుగుతుంది. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంటింటికి బియ్యం పేరు తో జిల్లా కు 438MDU ఆపరేటర్లను ఏర్పాటు చేశారు. కానీ ఈ వాహనాల ఆపరేటర్ లకు అవగాహన లేకపోవడం తో వాటి ద్వారా కూడా డీలర్లు బియ్యం పంపిణీ చేస్తున్నారు. వీటిలో కొన్ని వాహనాలు మర్మతులకు గురి కావడం తో వాటి పరిధిలోని రేషన్ డీలర్లు తమ షాపు లలోనే బియ్యం అందిస్తున్నారు. గ్రామాలలో ఒక్కొక్క డీలర్ల వద్ద మూడు వందలు నుంచి ఐదు వందలు కార్డ్స్ ఉంటే మండల కేంద్రాలు, పట్టణాలలో డీలర్ల వద్ద వెయ్యి నుంచి పదిహేను వందల కార్డ్స్ ఉంటాయి. దీంతో డీలర్లు తమ కార్డు దారులకు సంవత్సరాలు తరబడి బియ్యం ఇస్తుండడంతో వారి కి బాగా పరిచయాలు ఉన్నాయి.

**డీలర్ల ప్రచారం తో మేలు..........**

డీలర్ల ను తమ వైపు తిప్పుకొని ప్రచారం చేయించుకుంటే మేలు జరుగుతుందని రాజకీయ పార్టీ లు భావిస్తున్నాయి. డీలర్లు 1వ తేది నుంచి 17వ తేది వరకు సరుకులు ఇస్తుండడం తో తమకు ఉపయోగపడుతుందని రాజకీయ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఎన్నికలు మే 13వ తేది న నిర్వహిస్తున్నందువలన 11వ తేది సాయంత్రం కు ప్రచారాలు బంద్ అవుతాయి. కానీ డీలర్ల వద్దకు రేషన్ కార్డుదారులు సరుకులు కోసం వస్తూనే ఉంటారు. వీరి ద్వారా ప్రచారం నిర్వహిస్తే మేలు జరుగుతుందని రాజకీయ వర్గాలు భావించి వారిని తమ వైపు కు తిప్పుకొనేందుకు బేరసారాలు ప్రారంభిస్తున్నట్లు తెలిసింది.

**డీలర్ల కు మంచి ధర...............**

రాజకీయ పార్టీ ల చూపు రేషన్ డీలర్ల వైపు మరలడంతో వారికీ మంచి ధర పలుకుతుంది. 37మండలాలలో 1513 రేషన్ షాపు లు ఉన్నాయి. ప్రతి మండలం లో రేషన్ షాపు డీలర్ల అసోసియేషన్ లు ఉన్నాయి. రాజకీయ పార్టీ లు మండల రేషన్ షాపు డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులతో మంతనాలు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అధ్యక్షులకు భారీ మొత్తం లో డబ్బు ఆశ చూపి మండలం లోని డీలర్ లను కూడా తీసుకొని రావాలని షరతులు పెడుతున్నట్లు సమాచారం. డీలర్లు కండువా కప్పుకోకపోయినా తమ వద్దకు వచ్చి వారికి ప్రచారం చేస్తే చాలు అని కూడా రాజకీయ పార్టీ ల నేతలు చెబుతున్నారు.

**వాలంటీర్ల వ్యవస్థ కు విరుగుడు డీలర్లు............**

వాలంటీర్ల వ్యవస్థ తో లబ్ది పొందాలని చూస్తున్న వైఎస్సార్సీపీ కి డీలర్ల వ్యవస్థ తో చెక్ పెట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులు భావిస్తున్నట్లు తెలిసింది. వాలంటీర్ల తో పాటు గ్రామాల్లో ప్రతి ఒక్కరికి తెలిసిన వ్యక్తి డీలర్ కావడం తో వీరిని తమ వైపు తిప్పుకోవాలని తెలుగుదేశం పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు నాయుడు పాలన లో డీలర్లు ఆనందం గా ఉన్నారని జగన్ ప్రభుత్వం లో డీలర్ ల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందనే విషయం వారి దృష్టి కి తేవడంతో పాటు డబ్బు ఆశ కూడా చూపుతున్నట్లు తెలిసింది. డీలర్ లు ఏ పార్టీ వైపు తమ చూపు తారనే విషయం తెలుసుకొనేందుకు కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## నామినేషన్ దాఖలు చేసిన కొప్పుల రాజు



**నెల్లూరు (మేజర్ న్యూస్)** ఏఐసీసీ నేత నెల్లూరు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కొప్పుల రాజు శుక్రవారం ఉదయం తన నామినేషన్ ని దాఖలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వామపక్ష నేతలతో కలిసి వెళ్లి తన నామినేషన్ను దాఖలా చేశారు. నెల్లూరు జిల్లా రిటర్నింగ్ అధికారి హరినారాయణ కు ఆయన నామినేషన్ పత్రాలను అందజేశారు. ముందుగా ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తాను గతంలో జిల్లాలో కలెక్టర్ గా విధులు నిర్వహి స్తున్న సమయం లో అంబేద్కర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి నేదురమల్లి జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించామని గుర్తు చేశారు.అదేవిధంగా జిల్లాలో జరిగిన అక్షరాస్యత, సారాయి ఉద్యమాలలో ఆయన చేయూతనిచ్చానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి పల్లంరెడ్డి యశోదర కాంగ్రెస్ పార్టీ రూరల్ నియోజకవర్గం అభ్యర్థి ఫయాజ్ వామపక్ష నేత నెల్లూరు సిటీ అభ్యర్థి మూలం రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులువామపక్షనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిహారికమ్మ రాకతో ఉదయగిరి వైసీపి లో జోరు.



**ఉదయగిరి (మేజర్ న్యూస్).** చిక్కని చిరునవ్వు తో చెక్కుచెదరని ఆత్మ విశ్వాసం తొ గడప గడపన ఆత్మీయ పలకరింపులతో మామయ్య మేకపాటి రాజాగోపాల్ రెడ్డి గారి ని గెలిపించాలని కోరుతూ ఉదయగిరి పట్టణం లోని యూనియన్ రోడ్ ముందుకు సాగుతున్న నిహారికమ్మ ప్రచారం మంచి మనస్సు ఉదయగిరి నియోజకవర్గం కి మంచి చేయాలి అన్న తపన తో మీ ముందు నిలబడిన మా మామయ్య మేకపాటి రాజ గోపాల్ రెడ్డి గారిని ఎమ్మెల్యే గావిజయసాయి రెడ్డి గారిని ఎంపీ గా రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి గెలిపించాలని నిహారికా రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గానుపెంట ఓబుల్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు సర్పంచ్ పాములూరి సామ్రాజ్యం ఎంపీటీసీ పెద్ద మస్తానీ అక్కి ప్రమీల ఉప్పుటూరి పద్మ ఉప సర్పంచ్ ముత్తుజ హుస్సేన్ లక్కినేని అశోక్ కుమార్ సామ్రాట్ ఎం ఏ సలీం ఉప్పుటూరు శ్రీనివాసులు గానుగపెంట శ్రీనివాసులు రెడ్డి ముటుకుండు తిరుపతిరెడ్డి మూల అంకుల్ రెడ్డి అక్కి భాస్కర్ రెడ్డి గొల్లపల్లి తిరుపతి టింకర్ బాబు కొండా రాజా గడియాల్ని ఎసదాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్ని సంప్రదించకుండా ఏ పని చేయను

**- మీతో, లోకల్ నాయకులతో చర్చించే చేస్తా**
**- నా హయాంలో ఒక్క ఇల్లు కూడా పగలగొట్టలేదు**
**- నిరుపేదలందరికి నేనే పిలిచి ఇల్లు ఇస్తా**
**- అధికారంలోకి రాగానే 43వేల ఇళ్లు ఇస్తా...అవసరమైతే మరో 43వేల ఇళ్లు ఇస్తా**
**- మే 13న సైకిల్ గుర్తుపై ఓటేయండి**
**- నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా గెలిపించండి**
**- భారతదేశంలోనే నెల్లూరుని నెం.1 స్మార్ట్ గా మారుస్తాం**
**- 3వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** నెల్లూరులో ఏ చిన్న పని చేయాలన్నా, ప్రజల్ని, లోకల్ నాయకుల్ని సంప్రదించ కుండా ఏ పని చేయనని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 3వ డివిజన్ 3వ మైలు సెంటర్ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. ముందుగా నారాయణకి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్ లోని ఇంటింటికెళ్లి... టీడీపీ సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ క్రమంలో స్థానిక ప్రజలు పలు సమస్యలను నారాయణ దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి రాగానే...మీ సమస్యలన్నింటిని ఖచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ డివిజన్‌లో అధిక శాతం నిరుపేదలు జీవిస్తున్నారన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఈ డివిజన్‌కి వచ్చానన్నారు. అప్పుడు స్థానికులు రోడ్డు విస్తరణ గురించి నా దృష్టికి తీసుకువచ్చారని...ఆ తరువాత ప్రభుత్వం మారిందన్నారు. టీడీపీ ప్రభుత్వం వెళ్లే నాటికి...చదరపు గజం రూ. 48వేలకి రిజిస్ట్రేషన్ చేశామన్నారు. అలాగే ల్యాండ్ పుల్లింగ్ తీసుకోక ముందు చదరపు గజం రూ. 5వేలు, 3వేలు ఉండిందని...దానికి కారణం ఒక్కటేనని... దాదాపు రూ. 9వేల కోట్ల రూపాయలతో డెవలప్ కోసం ఖర్చు చేశామన్నారు. 217 చదరపు కిలోమీటర్లు క్యాపిటల్ సిటీలో 34వేల ఎకరాల్లో రోడ్లు, డ్రైన్ వేసేందుకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అదంతా కూడా ప్రజాధనమని దానిని ఈ ప్రభుత్వం వేస్ట్ చేసిందన్నారు. ప్రజలందరూ ట్యాక్స్ కడితేనే ప్రభుత్వానికి వచ్చిన డబ్బు అని అన్నారు. అలా కట్టిన డబ్బు మొత్తాన్ని...ఈ ప్రభుత్వం ఐదేళ్లలో సర్వ నాశనం చేసిందన్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని...మిమ్మల్ని, లోకల్ నాయకుల్ని సంప్రదించకుండా ఏ ఒక్క పని చేయమని స్పష్టం చేశారు. నిరుపేదలందరికి నేనే పిలిచి ఇల్లు ఇస్తానని...అధికారంలోకి రాగానే 43వేల ఇళ్లను ఇవ్వడంతోపాటు... అవసరమైతే మరో 43వేల ఇళ్లను కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నామని...మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుకి రెండు ఓట్లు వేసి...మా ఇద్దరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## పోస్టల్ బ్యాలెట్ ను విధిగా వినియోగించుకోండి

**- రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,**



**నెల్లూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్....** ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది అందరూ విధిగా పోస్టల్ బ్యాలెట్ సర్వీసును వినియోగించుకోవాలని నెల్లూరు నగర నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., తెలిపారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సూపరింటెండెంట్ లు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఒక్క సిబ్బంది ఫారం 12 దరఖాస్తు చేసుకుని పోస్టల్ బ్యాలెట్ అనుమతులు పొందాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ.ఆర్.ఓ లు శర్మద, దేవీ కుమారీ, వెంకటేశ్వరరావు, డాక్టర్ వెంకట రమణ, మేనేజర్ ఇనాయతుల్లా, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు నియోజకవర్గం

## బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వేస్తే జరిమానాలు

### - ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)**డ్రైను కాలువల్లో మురుగు పారుదలకు ప్రధాన అడ్డంకిగా ప్లాస్టిక్ వ్యర్థాలు కారణమవుతున్నాయని, ప్లాస్టిక్ కవర్లు, ఇతర ప్లాస్టిక్ ఉత్పత్తులను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే జరిమానాలు విధిస్తామని నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 9 వ డివిజన్ కుసుమ హరిజన వాడ ప్రాంతంలో జరుగుతున్న డ్రైను కాలువల పూడికతీత పనులను డాక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని డివిజనుల్లో కాలువల పూడికతీత, దోమల నివారణా చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించి స్వచ్ఛ నెల్లూరు సాకారానికి ప్రజలంతా సహకరించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా అన్ని వ్యాపార వాణిజ్య కేంద్రాలు, షాపులు, వీధి దుకాణాలు, రోడ్డు మార్జిన్ వర్తకులు, పూల అంగళ్ల నిర్వాహకులు, మార్కెట్ కేంద్రాల్లోని షాపుల్లో తప్పనిసరిగా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసి వినియోగించేలా సూచికలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్ని డివిజన్లలో స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి డస్ట్ బిన్ల ఏర్పాటుతో పాటు, నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై భారీ జరిమానాలు విధిస్తామని డాక్టర్ హెచ్చరించారు.

## జిల్లాలో రెండో రోజు 8 మంది నామినేషన్లు

**నెల్లూరు, (మేజర్ న్యూస్)** 2024 సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో రెండో రోజు శుక్రవారం జిల్లావ్యాప్తంగా 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. నెల్లూరు పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కొప్పుల రాజు మూడు సెట్ల నామినేషన్ పత్రాలను నెల్లూరు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హరి నారాయణన్ కు అందజేశారు. కావలి అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి మూడు సెట్ల నామినేషన్ పత్రాలు, దగ్గుమాటి సంహిత రెండు సెట్ల నామినేషన్ పత్రాలు, రాడికల్ పార్టీ అభ్యర్థిగా సాల్మన్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి శీనా నాయక్ కు అందజేశారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాడికల్ పార్టీ అభ్యర్థి బాల్ కుమార్ ఎండ్లూరి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి విద్యాధరికి అందజేశారు. ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి యుగ తులసి పార్టీ అభ్యర్థి నెల్లూరు కృష్ణారెడ్డి రెండో సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మధులతకు అందజేశారు. నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంలో నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా, సోషల్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా ఫాజిల్ సయ్యద్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మలోలకు అందించారు. కోవూరు, నెల్లూరు సిటీ, ఉదయగిరి, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదు.

## జనసేన నేతలతో నారాయణ భేటీ

- మనకి టైం చాలా తక్కువ ఉంది
- ప్రతీ ఒక్కరం కష్టపడి పని చేద్దాం
- రాష్ట్రంలో ఎన్టీఏ కూటమిని గెలిపించుకుందాం
- నెల్లూరులోని నారాయణ క్యాంప్ కార్యాలయంలో జనసేన నేతలతో మాజీ మంత్రి నారాయణ భేటీ



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరం గోమతి నగర్‌లోని నారాయణ క్యాంప్ కార్యాలయంలో సిటీ నియోజకవర్గం జనసేన నేతలతో మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారాయణ ప్రస్తుత పరిస్థితులు, త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై జనసేన నేతలతో చర్చించారు. ఎన్నికల సమరానికి రోజులు దగ్గర పడ్డాయని...ఈ టైంలో మనం ప్రజల్లోకి ఇంకా స్పీడ్‌గా వెళ్లి.. కూటమి అధికారంలోకి వస్తే...నిరుపేదలకి అందే సంక్షేమ పథకాలు...చేయబోయే అభివృద్ధి పనులను తెలియజేయాలని సూచించారు. రానున్న 24 రోజులు అందరం కలిసి కట్టుగా పని చేసి...తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. సమావేశంలో కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో... లాడ్జిల్లో ఆకస్మికంగా పోలీసులు తనిఖీలు

### రాత్రి బస చేసే వ్యక్తుల సమాచారం సేకరించండి

### లాడ్జిల పరిసరాల ప్రాంతాల లో సీసీ కెమెరాలు తప్పనిసరి

### జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్





**నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్)**ఎన్నికల నేపథ్యంలో నేర నియంత్రణ చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్ట వేసేందుకు లాడ్జిలను ఆకస్మిక తనిఖీ చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ పి ఆరీఫ్ హఫీజ్ తెలిపారు. ఈ క్రమంలో నెల్లూరు నగరం తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని లాడ్జిల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి అక్కడ బస చేస్తున్న వ్యక్తుల సమాచారం ,ఆధార కార్డు ఫోటోలను, వివరాలను సేకరించారు. అసాంఘీక కార్యకలాపాల అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. అక్రమ రవాణా అరికట్టుటకు లగేజీ ఇతర వస్తువులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామన్నారు. లాడ్జిల యాజమాన్యం అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. లాడ్జీలలో బస చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహించాలని నిర్వహకులకు సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వరాదని, లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలలో సిఐ లు పివి నారాయణ ,సుబ్బారావు ,రామారావు , ఇతర సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు రక్షణ కరువు

### నిరుద్యోగులను మోసం చేసిన జగన్

### టిడిపి నగర అసెంబ్లీ అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె శరణి ధ్వజం



**నెల్లూరు సిటీ ( మేజర్ న్యూస్)** వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు రక్షణ కరువైందని, నిరుద్యోగులు డిగ్రీ పట్టాలు పట్టుకుని ఉద్యోగాల కోసం రోడ్ల వెంబడి తిరుగుతున్నారని, టిడిపి అధికారంలోకి రాగానే నిరుద్యోగుల సమస్యలను టిడిపి ప్రభుత్వం పరిష్కరిస్తుందని మాజీ మంత్రి నారాయణ కుమార్తె శరని పేర్కొన్నారు. శుక్రవారం నవాబుపేట లోని గాండ్ల వీధి, నజీర్ తోట, తదితర ప్రాంతాల్లో ఆమె ఎన్ని రకాల ప్రచారం నిర్వహించారు. నెల్లూరు సిటీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, తన తండ్రి నారాయణ ను, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారాయణలు విజనున్న నాయకులన్నారు. నిరుపేద మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నామన్నారు.ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ప్రతినెల రూ.1500 లు ఆర్థిక చేయూత అందిస్తారన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి వారి చదువుల కోసం ఏడాదికి రూ. 15వేల రూపాయలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారని, అలాగే ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించనుందన్నారు. నిరుద్యోగులకు కలలకు రెక్కలు పథకం కింద ఉచిత బ్యాంకు రుణాలు అందించి ఆ రుణాలను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు.నెల్లూరు నగరంలో తన తండ్రి నారాయణ ఎన్నో వ్యయ ప్రయాసలుకో ర్భిఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకొస్తే దానిని నామరూపం లేకుండా చేశారని వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని పూర్తి చెయ్యకుండా వదిలేశారన్నారు. 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు సిటీ అసెంబ్లీ అభ్యర్థి నారాయణ కు అలాగేపార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లకు సైకిల్ గుర్తుపై ఓటేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఆమె వెంట అధిక సంఖ్యలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## ప్రచార వాహనాలను ప్రారంభించిన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ద్వారకా నాథ్..



**నెల్లూరు, ,(మేజర్ న్యూస్)**ఏపీలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రచారం కోసం ఎల్‌ఈడీ ప్రచార వాహనాలను ఎమ్మెల్సీ, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ లు నెల్లూరు నగరంలోని రామమూర్తి నగర్ ఎంపీ కార్యలయంలో శుక్రవారం నాడు ప్రారంభించారు..ఈ ప్రచార వాహనాలు నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు కార్యక్రమాలను వివరించడం, వచ్చే ఐదేళ్ల కాలంలో ఈ ప్రభుత్వం ఏ ఏ కార్యక్రమాలను అమలు చేస్తుందో అన్న విషయాలతో కూడిన విడియోలను ఈ ఎల్‌ఈడి స్క్రీన్ల మీద ప్రదర్శిస్తారు..

# కోవూరు నియోజకవర్గం

## దళిత గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తా.

### - స్వతంత్ర అభ్యర్థి కొండ వెంకయ్య.



**విడవలూరు మేజర్ న్యూస్.**స్వతంత్ర అభ్యర్థికి బరిలో ఉన్న కొండా వెంకయ్య దళిత గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు మండల లోని విడవలూరు లో ఉన్న పలు దళిత సంఘాల నాయకులను శుక్రవారం ఆయన కలిసి మద్దతును కోరారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ తాను కోవూరు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్నారని గుర్తు చేశారు తాను విజయం సాధిస్తే ప్రధానంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆవేదన చెందారు ముఖ్యంగా ఉపాధి అవకాశాలు లేక యువత నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు తాను ఎన్నికల్లో నిలబడుతున్న సమయంలో మండలంలోని దళిత సంఘాల నాయకులను కలిసి తన విజయానికి మద్దతు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు ఎందుకు దళిత సంఘాల నాయకులు సానుకూలంగా స్పందించి తమతో కలిసి పనిచేస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యేసపోగు బాబు , మరియు జిల్లా దళిత సంఘర్షణ సమితి నాయకులు పాలెపు తిరుపాల్, శ్రీపతి రాము , నాగూర్, శ్రీనివాసులు పాల్గొన్నారు

## .ఐదు సంవత్సరాల నుండి గుంట తవ్వి నీరు పట్టుకొని వాడుకుంటున్నాం.

## .నీలిమా రెడ్డి వద్ద బోరుమన్న గ్రామస్తులు



**(ఇందుకూరుపేటమండలం సూర్యా మేజర్ న్యూస్)** ఇందుకూరుపేట మండలం రాముడు పాలెం పంచాయతీకి సంబంధించిన గడ్ల కాలువ సంఘం వద్ద కోవూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కుమార్తె నీలిమారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా సమస్యలతో అక్కడి గ్రామస్తులు బోరుమన్నారు. గతంలో ఎన్నోసార్లు తమకు కనీసం వాడుకు నీరు కూడా లేని పరిస్థితుల్లో ఇబ్బందులు పడ్డామని గుర్తు చేశారు. త్రాగు నీరు కోసం గుంత తవ్వి నీరు పట్టుకొని తాగుతున్నామని గ్రామస్థులు తెలిపారు. అలాగే గ్రామంలో దేవాలయం నిర్మాణము మరియు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నబోయిన చెంచు కిషోర్ బాబు మాట్లాడుతూ విపిఆర్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విపిఆర్ ఇంటి వద్ద సామాన్యుల నుంచి ధనుకులు వరకు అడుగడుగునా ప్రజలు శుభాకాంక్షలు తెలిపేందుకు ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గంగపట్నం గ్రామ నాయకులు పెనుబల్లి రామచంద్ర నాయుడు, చేవూరు కళ్యాణ్ రెడ్డి, వినయ్ పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆశీర్వాదం జగన్మోహన్ రెడ్డికి ఉన్నాయి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-** పేద ప్రజల ఆశీర్వాదం జగన్మోహన్ రెడ్డి ఉన్నాయని కోవూరు శాసనసభ్యులు నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు . మండలంలోని మునిలపూడి రెడ్డిపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ రాబోవు ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారం కొనసాగించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి కావాలని పసిపిల్లల కూడా కోరుకుంటున్నారని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేశారు. రాష్ట్రంలో రెండు లక్షల 77 వేల కోట్లు ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోయినా మీ అందరి అకౌంట్లో విజయవాడ నుంచి మీ అందరికీ జమ అయిందన్నారు. మునులపూడి పంచాయతీలో ప్రత్యక్ష నగదు బదలి కింద 13 కోట్ల 25 లక్షలు పరోక్ష ప్రయోజనాల కింద 14 కోట్ల 50 లక్షలు మొత్తం ఒక మునుల పొడి పంచాయతీకి జగన్మోహన్ రెడ్డి ఇవ్వడం జరిగిందన్నారు. 50 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. పేదలందరూ జగన్మోహన్ రెడ్డి వైపు ఉన్నారని ధనవంతులందరూ చంద్రబాబుకు వైపు ఉన్నారన్నారు. పార్టీలకతీతంగా కులాలకతీతంగా మతాలకు అతీతంగా రాజకీయాలు చేయకుండా సంక్షేమ పథకాలు అందజేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి నాని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎప్పుడు కనపడిన వ్యక్తులు కరోనా సమయంలో కనపడని వ్యక్తులు మన ముందుకు వస్తున్నారని కరోనా సమయంలో కూడా మీ మధ్య తిరిగి నీకు ధైర్యం కల్పించామన్నారు. పనిచేసిన టిడిపి నాయకులను పక్కనపెట్టి ఒక కోటీశ్వరాలకి కోవూరు నియోజకవర్గం సీటు కట్ట పెట్టారని తెలిపారు. రాజ్యసభలో ఆరు సంవత్సరాలు విలాసంతమైన జీవితం గడిపి ఆరు సంవత్సరాలు విదేశాలు తిరుగుతూ కాలయాపన చేశారన్నారు. కావాలని వైఎస్ఆర్సిపి వదిలి తెలుగుదేశం పార్టీలో చేరని నెల్లూరు సిటీ అభ్యర్థిగా ఒక పేద కుటుంబానికి చెందిన ముస్లిం మైనార్టీ సోదరులకు వైఎస్ఆర్సిపి టికెట్ ఇచ్చారని దురుద్దేశంతో అలిగి వెళ్లిపోయారన్నారు. రెడ్డిపాలెం గ్రామానికి సంబంధించిన దగదర్తి మండలం తిరువీధి పాడులో 1500 ఎకరాలు భూమి ఉందని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాగానే ఆ భూ సమస్య కూడా పరిష్కరిస్తానని తెలిపారు . రెడ్డిపాలెం రైతులందరూ దగదర్తి మండలంలో పొలంలోకి పోయేందుకు చాలా ఇబ్బందిగా ఉందని నా దృష్టికి తీసుకురావడం జరిగిందని గ్రావెల్ రోడ్డు వేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో సిసి రోడ్లు పూర్తి చేస్తానని తెలిపారు. ప్రశాంతి రెడ్డి తో మాట్లాడాలంటే మూడు గేట్లు దాటుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని సెక్యూరిటీని తప్పించుకొని పోవాలన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి మీ ఇంట్లో బిడ్డల ఎప్పుడైనా తలుపులు తెరుచుకొని ఉంటాయి ఎవరు వచ్చిన నా దగ్గర కూర్చొని పెట్టి మాట్లాడుతానని. తెలుగుదేశం పార్టీ వద్ద డబ్బులు తీసుకొని వైఎస్ఆర్సిపి కి ఓటు వేయాలని కోరారు. బిజెపి, చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఒక్కటే వచ్చిన జగన్మోహన్ రెడ్డి సింహంలో ఒక్కడే సింగల్ గా వస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, చెర్లో సతీష్ రెడ్డి, టంగుటూరు మల్లారెడ్డి, రెడ్డిపాలెం సర్పంచ్ వెంకట రమణారెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, మోర్ల మురళి, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం



## చిరమణ లో ఎన్నికల ప్రచారంలో ఆనం

## ఆనం రామనారాయణ రెడ్డి

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులను గిరిజనులను వైసిపి ప్రభుత్వం మోసగించిందనిమాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం ఏఎస్ పేట మండలంలోని చిరమణ మదారాబాదు మామిడి చెట్ల పల్లిగ్రామాల్లో ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనం రామనారాయణ రెడ్డికి ఘన స్వాగతం పలికారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరుటిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని ఆ పాలన ను అంతమొందించాలని ప్రజలను కోరారు వైయస్సార్ పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా ఉన్న విజయ్ సాయి రెడ్డి16 మాసాలు జైలుకెళ్ళి బయటికి వచ్చి విషపూరిత మద్యాన్ని తయారుచేసే కంపెనీలు పెట్టి డబ్బులు దోచుకునే వ్యక్తి ఒకరని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న వ్యక్తి రోడ్లు వేయకుండానే ప్రజాధనాన్ని దోచుకుని టోల్ వసూలు చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేసులు సైతం పెట్టించుకున్న వ్యక్తి ఒకరని ఎద్దేవా చేశారు టిడిపి పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిఅన్ని ప్రాంతాల్లోని గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్ల ను ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని విధాల మంచి కోరే వ్యక్తి అని తెలిపారు తాను ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చిరమణ గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు చేసివాటర్ అందించడం జరిగిందనితెలిపారు రాబోయే ఎన్నికల్లో టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు తనను గెలిపించుకుంటే ఒక సేవకుడిగా పని చేస్తానని ఒక అవకాశం కల్పించాలని కోరారు ఏ ఎస్ పేట మండలంలో తను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మోడల్ పాఠశాల కేజీబీవీ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అలాగే సోమశిల ఉత్తర కాలువ ను పొడిగించి అనేక గ్రామాలకు జలాలను అందించడం జరిగిందని తెలిపారు ఇంకా కొన్ని గ్రామాలకు రావాల్సి ఉందని వాటిని కూడా చేపడతామని తెలిపారు అలాగే మండలంలో రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు పదేళ్ల క్రితం చేసిన పనులు తప్ప మరి ఏమీ అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాల ప్రణాళిక ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలిపారు యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని నిరుద్యోగ భృతి కింద మూడు వేల రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయల చొప్పున ఒక్కరు ఉన్న ఇద్దరు ఉన్న ముగ్గురు ఉన్న అందజేయడం జరుగుతుందన్నారు ప్రతి రైతుకి ఏటా 20 వేల రూపాయలు రైతు భరోసా ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు దీపం ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు కల్పిస్తామని తెలిపారు అలాగే ఆడబిడ్డ నిధి ద్వారా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకి నెలకు 1500 రూపాయల చొప్పున అందజేయడం జరుగుతుందని తెలిపారు మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు సౌకర్యం టిడిపి ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు అయితే వైసీపీ ప్రభుత్వం అమ్మబడి ద్వారా 15000 ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే కేవలం కుటుంబంలో చదువుకునే ఒక్కరికి మాత్రమే 13 వేల రూపాయలు మాత్రమే ఇచ్చిమోసగించారని తెలిపారు అలాగే రైతు భరోసా లోను ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు అలాగే టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే 4000 రూపాయల పింఛన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ( తనను) సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఒక్క అవకాశం కల్పించాలని సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో తాళ్లూరు గిరినాయుడుకాటంరెడ్డి రవీంద్రారెడ్డి చిరమణ మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీహరి నాయుడుకాటంరెడ్డి నరసింహారెడ్డి ఏఎస్ పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు మండల టిడిపినాయకులు నంది వివేకానందారెడ్డి జి నరసయ్య షేక్ ఖాజా మియా కాటంరెడ్డి శైలజ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకు విజయ లక్ష్మి ఎన్నికల ప్రచారం

**సంగం(మేజర్ న్యూస్ ):**సంగం మండలం కేంద్రం లో టీడీపీ నాయకులు టీడీపీ నాయకులు కోటు కరుణాకర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకు విజయ లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు.టీడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు.ప్రజలు తప్పకుండా ఆశీర్వదించాలని కోరారు.ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపు తథ్యమని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు కాకు వెంకటేశ్వర్లు యాదవ్,శ్రీనివాస చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి మహిళానాయకుల ఎన్నికల ప్రచారం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం వైసిపి అభ్యర్థుల కుటుంబసభ్యులైన మహిళలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టనంలోని 7,8,9,10వార్డుల పరిధిలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి తల్లి, మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి సతీమణి మేకపాటి మణిమంజరి, వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి సతీమణి సునందారెడ్డి, కుమారెప్తె నేహారెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలంతా ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిలను ఆదరించి ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చాలని వారు ఓటర్లకు విన్నవించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుంటే అన్నివర్గాల ప్రజలకు మరింతగా సంక్షేమఫలాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా, వినూత్నంగా ఆత్మకూరు నియో.కవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విక్రమ్‌రెడ్డికి విజయం చేకూర్చితే ఆత్మకూరు సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు.



ఈకార్యక్రమంలో మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లారు ఆదిశేషయ్య, మాజీ మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ అల్లారెడ్డి అనసూయమ్మ, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, సిండికేట్‌రైతుసేవాసహకారసంఘ మాజీ చైర్మెన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, పూనూరు రమేష్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ కోడూరు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, మహబూబ్‌బాషా, పుచ్చలపల్లి రాధిక, టి.తిరుపతమ్మ, కొండా స్వరూపారాణి, నోటి విజయజ్యోతి, కోడూరు కౌసల్యమ్మ, తుమ్మల త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో నేతలు వైదొలిగినంతమాత్రాన వైసిపికి ఎలాంటి నష్టం లేదు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో కొందరు నాయకులు, ప్రజాప్రతినిధులు తమ పార్టీనుండి వైదొలిగి తెలుగుదేశంలో చేరినంతమాత్రాన తమ పార్టీకి ఎలాంటి నష్టం లేదని, వారు చేసిన పనిని వ్యతిరేకిస్తూ ఆయా వార్డుల్లో ప్రజలంతా తమ పక్షానే ఉన్నిరని, ప్రజల్లో విశేషస్పందన లభిస్తుందని వైసిపి నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం ఆత్మకూరులోని మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లారు ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ చిల్లారు ఆదిశేషయ్య, ఆయా వార్డుల వైసిపి నాయకులు ప్రసంగించారు. ఇటీవల మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, గంధళ్ళ వేణులు వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరడం, మరో కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి గత కొంతకాలంగా అధికారపార్టీ నేతలపై ధ్వజమెత్తి విమర్శలు చేస్తూ తెలుగుదేశం పక్షాన సాగుతున్నారు. దాంతో ఈసమావేశం ఏర్పాటు చేసి ప్రతిపక్ష ప్రలోభాలకు లొంగి వారంతా తమ పార్టీని వీడారని, వారు వెళ్ళినా ఆయా వార్డుల్లో ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ సాధారణవ్యక్తులుగా ఉన్నవారికి గతంలో మేకపాటి గౌతంరెడ్డి, నేడు మేకపాటి విక్రమ్‌రెడ్డిలు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, వారికి కౌన్సిలర్‌గా టికెట్లఉ ఇచ్చి కష్టపడి గెలిపించగా మూడేళ్ళపాటు అనుభవించి నేడు ప్రలోభాలకు లొంగి పార్టీకి నమ్మకద్రోహం చేసి వెళ్ళారని వారు విమర్శించారు. వారికి చిత్తశుద్ధి ఉంటే తమ పదవులకు రాజీనామా చేయాలని, పార్టీమారాక వైసిపి ద్వారా వచ్చిన పదవులను విడనాడాలని వారు డిమాండ్ చేశారు. ఆనేతలు వెళ్ళాక



ప్రజలు వారిని ఈసడించుకుంటున్నారని, ప్రజామద్దతు తమ పార్టీకే ఉందని, తమ అభ్యర్థికి ఏమాత్రం ఓట్ల మెజారిటీ తగ్గదని, గతంకన్నా అధికంగా వస్తాయని, తమ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి ఘనవిజయం సాధించడం ఖాయమని వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ తాను పార్టీ మారుతున్నానన్న ప్రచారం సాగుతుందని, తాను పార్టీ మారేసమస్యే లేదని, జీవితాంతం మేకపాటి కుటుంబంతోనే తన రాజకీయప్రయాణం కొనసాగుతుందని డాక్టర్ స్పష్టం చేశారు. ఒక ప్రశ్నకు సమాధానంగా సూరా భాస్కరరెడ్డి విమర్శలకు స్థాయిదిగజార్చుకొని తాము సమాధానం చెప్పలేమన్నారు. ఆత్మకూరులో అభివృద్ధి జరగలేదనడం వాస్తవం కాదని, అనేక ఉదాహరణలున్నాయని చెబుతూ కోవిడ్ వలన కొన్ని రోడ్లు వేయలేకపోయినమాట వాస్తవమని, అంతమాత్రాన అసలు అభివృద్ధి జరగలేదని విమర్శిలు చేయడం సబబుకాదని వారు పేర్కొన్నారు. ఈసమావేశంలో వైసిపి నాయకులు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, ముజీబుల్లా, గంధళ్ళ లక్ష్మి, సమద్, రిజ్వాన్, పూనూరు రమేష్‌రెడ్డి, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ వీడిన వారు గతంలో అక్కడున్నవారే!

**వారు వెళ్ళినదానివలన పార్టీకెమి నష్టం లేదు.**

**అవసరాలు తీర్చుకునేందుకు ఊసరవెల్లిలా వచ్చి వెళ్లారు.**

**కుప్పిగంతులు వేసే వారి చేష్టలు ఓటర్లు గమనిస్తున్నారు.**

**నాయకులు ఎంతమంది వెళ్లిన ఓటర్లు వైసిపి వైపే మొగ్గు.**

**రానున్న ఎన్నికల్లో చేజర్ల మండలంలో వైసిపి సత్తా చూపుతాం: తూమాటి .**

**చేజర్ల, మేజర్ న్యూస్:** వైసిపి పార్టీ వీడినవారు గతంలో (2019లో )అక్కడున్న వారే. వారు వెళ్లిన దానివలన పార్టీకి ఏమి నష్టం లేదని చేజర్ల మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు మరియు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. నిన్న ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వదిలి తెదేపాలో చేరికలపై విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెదేపాలో చేరిన వారందరూ 2019 ఎన్నికల్లో ఆ పార్టీలో ఉన్న వారేనని తెలిపారు. 2019లో ఆ పార్టీ ఘోర పరాజయం చెందిన తరువాత అధికార పార్టీ ద్వారా వారి సొంత అవసరాలు తీర్చుకునేందుకు వైఎస్ఆర్సిపి పంచన చేరారని తెలిపారు. ఊసరవెల్లి ఎలాగైతే రంగులు మారుస్తుందో నిన్న, ఈరోజు పార్టీ మారిన వీరు గంటకో కండువా, పూటకో పార్టీ మార్చే అదోరకం ఊసరవెల్లిలు అని, కుప్పిగంతులు వేసేవారి చేష్టలు ఓటర్లు నిశ్చింతగా గమనిస్తున్నారని తెలియజేశారు. నాయకులు ఎంతమంది పార్టీని వీడిన ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపై మొగ్గు చూపుతారని తెలుపుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు



చేసిన సంక్షేమ పథకాలను, ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లే విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారని విజయ భాస్కర్ రెడ్డి తెలియజేస్తూ రానున్న ఎన్నికల్లో చేజర్ల మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్తా చూపి మేకపాటి విక్రమ్ రెడ్డికి, వేణుంబాక విజయసాయిరెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ముందడుగు వేస్తుంది అన్నారు.

# విక్రమ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించండి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం ఆమాని సిరివెళ్ల ఎస్సీ కాలనీ, మేక వారి పల్లి, వెంగంపల్లి గ్రామాలలో శుక్రవారం వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆత్మకూరు శాసనసభ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే వైసిపి పార్టీకి మర లా అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సంపూర్ణమ్మ, సచివాలయాల కన్వీనర్ అక్కల రెడ్డి అంకిరెడ్డి, ధర్మవరం సర్పంచ్ లక్ష్మీదేవి, సుబ్బారావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు నియోజకవర్గం

## ఆత్మకూరులో రెండవ రోజు ఒకనామినేషన్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.మధులత నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్ల స్వీకరణకు శ్రీకారం చుట్టారు. తొలిరోజు యుగతులసి పార్టీ అభ్యర్థి నెల్లూరు కృష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తొలిరోజు కృష్ణారెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. రెండవరోజైన శుక్రవారం కూడా నెల్లూరు కృష్ణారెడ్డి రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తన నామినేషన్‌ను ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి మధులతకు అందజేశారు. నియోజకవర్గంలోని మండలకేంద్రమైన చేజర్ల కృష్ణారెడ్డి స్వగ్రామం. ఆయన గురువారం ఒక్క నామినేషన్ శుక్రవారం మరో నామినేషన్ అందజేశారని, రెండురోజుల్లో మొత్తం 2నామినేషన్లు స్వీకరించామని మధులత తెలిపారు. ఈనెల 25వతేదీ నామినేషన్ల స్వీకరణకు తుది గడువు అని మధులత పేర్కొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఎసీసిల వర్గీకరణ జరగాలంటే రాష్ట్రంలో ఉమ్మడి కూటమి విజయం సాధించాలని, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, అందుకు గా ను అందరూ తెలుగుదేశం అభ్యర్థులకు ఓట్లేయాలని ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు నియో.కవర్గ బిట్1 కోఆర్డినేటర్ బొద్దుకూరు మహేష్‌మాదిగ పేర్కొన్నారు. మహేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం అభ్యర్థుల విజయం కోరుతూ పలుప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికెళ్ళి తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిలకు ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు.రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలన అంతం మాదిగల పంతంగా భావించాలని, మాదిగలంతా వేమిరెడ్డి, ఆనంలకు ఓట్లేసి విజయం చేకూర్చాలని మహేష్ కోరారు. వారు ఆత్మకూరు పట్టణంలో, బట్టేపాడు,నెల్లూరు పాళెంలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎంఎంఎస్‌నాయకురాలు గంగపట్ల లక్ష్మమ్మ, ఎంఎస్‌పి నాయకులు నల్లిపోగు అంకయ్యమాదిగ, కన్నెమరకల తిరుపతి మాదిగ,నాగవర్ధన్‌మాదిగ, గంగపట్నం కిశోర్‌మాదిగ, పాల్గొన్నారు.

## రఘునాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం



**సంగం(మేజర్ న్యూస్ ):** సంగం లోని స్థానిక కొత్తూరు ప్రాంతం లో శుక్రవారం వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి లను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపీ విజయసాయి రెడ్డి గెలుపు తధ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు సుకమంచి భాస్కర్ , అనుమాల శెట్టి రామారావు, సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ రవీంద్ర బాబు,జనార్దన్ రెడ్డి ,దుగ్గి అనీల్ , పట్టెం వేణు,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## వైద్యశాల నందు అగ్ని ప్రమాదాల నివారణ జాగ్రత్తలు



**వింజమూరు మేజర్ న్యూస్** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆరవ రోజు స్థానిక మా శిలామణి వైద్యశాల నందు మరియు సఫీ వైద్యశాల నందు అగ్ని ప్రమాదాల నివారణ జాగ్రత్తలు అవగాహన కార్యక్రమాన్ని జరిపించారు అగ్నిమాపక కేంద్ర ఇన్చార్జి అధికారి ఎం చంద్రమౌళి తమ సిబ్బందితో కలిసి ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఎలా ఉంటాయో ఎక్కడ జరిగితే ఎలాంటి నివారణ చర్యలు చేపట్టాలో మొదలగు విషయాలను తెలియజేశారు అంతేకాకుండా ఇరుకు ప్రదేశాలలో ప్రమాదం జరిగితే ఆ సందర్భంగా స్పృహ కోల్పోయినట్లయితే ఆ వ్యక్తిని ఎలా కాపాడాలో ప్రత్యక్షంగా చేసి చూపారు కేంద్రంలో ఉన్న అగ్నిమాపక పరికరాలు ఏ ప్రమాదానికి ఏ పరికరాన్ని ఉపయోగిస్తారు వారు ప్రత్యక్షంగా చూపి వాటి వివరాలను పని చేయు విధానాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కె మాశిలామణి షేక్ షఫీ భాషా షేక్ షర్ఫుద్దీన్ విద్యార్థులు స్థానిక ప్రజలు తదితరులు ఉన్నారు.

## బొలెరో ,ఆటో డి ..ఇద్దరికి తీవ్ర గాయాలు

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పట్టణంలోని చెరువు కట్ట సమీపంలో బొలెరో వాహనం ఆటో ఢీకొన్న సంఘటనలో ఇద్దరకి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది స్థానిక ఎస్సై. సిహెచ్ కోటిరెడ్డి తెలిపిన వివరాల మేరకు గుంటూరుకు చెందిన బొలెరో వాహనం నెంబర్ ఏపీ జీరో సెవెన్ టి హెచ్ 26 13 ఊటుకూరులో ఐస్ క్రీమ్స్ దించి తిరిగి వింజమూరు వైపు వస్తుండగా వింజమూరు నుండి జీబీ కేర్ ఎస్ టి కాలనీ సంబంధించిన ఆటో నెంబర్ ఏపీ 39 టి ఎన్ 91 84 వింజమూరు నుండి జిబికేఆర్ కాలనీ వైపు వెళుతుండగా రెండు వాహనాలు ఒకదానితో ఒకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో జి పి కే ఆర్ ఎస్టి కాలనీ కి సంబంధించిన ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయని ప్రధమ చికిత్స నిమిత్తం వింజమూరు ఆరోగ్య కేంద్రమునకు తరలించినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## 21న ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

**సీతారాంపురం మేజర్ న్యూస్**ఈనెల 21 అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి అర్హత పరీక్ష ఉంటుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్ తెలిపారు. ఆరో తరగతిలో చేరేందుకు ఆన్లైన్లో అప్లై చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు తమ హాల్ టికెట్ తీసుకొని ఉదయం 9 గంటల లోపు పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.

## ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి ఆనంతోనే సాధ్యం

**సంగం మేజర్ న్యూస్.** ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే అది ఆనం రామనారాయణ రెడ్డి తోనే సాధ్యమని టిడిపి నేత కోటు కరుణాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కాకు విజయలక్ష్మి లు పేర్కొన్నారు శుక్రవారం సంఘం పాత ఊర్లో టిడిపి , బిజెపి నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింట ప్రచారంలో ప్రజలను కోరారు ఈ టిడిపి ఇంటింటా ప్రచార కార్యక్రమంలో గంగిశెట్టి సత్యనారాయణ, కొరిమెర్ల శ్రీనివాస చౌదరి, కందుబోయిన శేషయ్య ,కాకు వెంకటేశ్వర్లు యాదవ్ ,వెన్న శ్రీనివాస్ రెడ్డి కంటాభత్తిన శ్రీహరి రెడ్డి, పెంచల బాబు టిడిపి ,బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ దోపిడీ దారులైన మీకు ఓటు అడిగే హక్కు లేదు..

**వరికుంటపాడు మేజర్ న్యూస్** పేదల భూములను అడ్డగోలుగా దోచుకున్న టిడిపి నాయకులకు మా గ్రామంలో ఓటు అడిగే హక్కు లేదని వైసీపీ నాయకులు ముడియాల మురళికృష్ణా రెడ్డి అన్నారు.శుక్రవారం విరువూరు గ్రామంలో వైసీపీ నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన టీడీపీ నేతలు నిన్నటి ప్రచారం లో తమ పై నిందలు మోపడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి లు మా గ్రామంలో భూ కుంభకోణం జరిగిందని వ్యాఖ్యలు చేయటం హాస్యస్పదంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2018- 19 సంవత్సర కాలంలో టిడిపి నాయకులు 30 ఎకరాల పేదల భూములను అడ్డగోలుగా దోచుకొని తమ బినామీలు పై ఎక్కించుకొన్న ఘనత మండల తెలుగుదేశం పార్టీ నాయకులదని మండిపడ్డారు.అదే 30 ఎకరాల భూమికి సంబందించి తాను న్యాయ పరంగా పోరాడుతుంటే, కోర్టులో ఉన్న భూమిని ఈ పార్టీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ముజే లక్ష్మీనారాయణ లు అప్పటి తహశీల్దార్ తో కుమ్మక్కై , పేదలకు చెందాల్సిన భూములను ఆన్లైన్లో ఫ్రీ హోల్డ్ గా మార్చుకున్నది మీరు కదా అంటూ మండిపడ్డారు.అలాగే మా గ్రామంలో జరిగే పీర్ల పండుగను ప్రతి ఏటా నిలుపుదల చేసి పైశాచిక ఆనందం పొందిన మీరే ఇలా మాట్లాడటం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. పోలీస్ లను అడ్డుపెట్టుకొని తమకు హక్కు ఐనా పీరు తమ ఇండ్ల వద్దకు రాకుండా అడ్డుకున్నది మీ టీడీపీ నాయకులే అనే విషయాన్ని మార్చురా అంటూ ఏద్దేవా చేశారు. మా విరువూరు గ్రామంలో భూమి లేని పేదలు చాలా మంది ఉన్నారని, రెవిన్యూ పరిధిలో చాలా భూములు ఉన్నాయనే విషయాన్ని మా నాయకుడు మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలియపరచగా



ఆయన స్పందించి గ్రామంలో పార్టీలకు అతీతంగా, రేషన్ కార్డు కలిగి ఉండి భూములు లేని వారికీ భూ పంపిణీ జరిగే విధంగా జిల్లా అధికారులకు విన్నవించగా, ఆ అధికారులు కూడా భూములు ఇచ్చేందుకు ముందుకు రాగా, మీ టీడీపీ నేతలు తిరిగి అధికారులకుఅర్జీ లు పెట్టి భూ పంపిణిని అడ్డుకున్నారని అన్నారు. ఇవేవి తెలియని. కంభం విజయరామిరెడ్డి, కాకర్ల సురేష్ లు వారి ఇష్టానుసారం మాట్లాడమం తగదన్నారు. అస్సలు విరువూరు లో టీడీపీ కి సరైన క్యాడర్ లేకపోగా, పక్క గ్రామాల వారిని అద్దెకు తెచ్చుకొని కార్యక్రమం జరుపుకున్న మీరా మాపై విమర్శలు చేసేది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలి అంటూ టీడీపీ నేతలకు హిత బోధ చేశారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ వెంకటరమణ, గ్రామస్తులు గోను శ్రీకాంత్ రెడ్డి,పాలకొల్లు తిరుపతి రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ముడియాల అనంత్ రెడ్డి, దోనపాటి రవి, ముత్యాల శ్రీనివాసులు రెడ్డి, గోను సతీష్, తెలుకుట్ల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రామాలయానికి గొడుగులు అందజేసిన శంఖవరం గ్రామస్తులు

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం శంకవరం గ్రామానికి చెందిన భూమి రెడ్డి భక్తవత్సల రెడ్డి సీనమ్మ ,శ్రీనివాసులు రెడ్డి బుజ్జమ్మ దంపతులు గ్రామంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా స్వామివారికి గొడుగులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న మూడవరోజు ఉత్సవం గరుడ వాహనంపై కోదండరామస్వామి ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు .ముందుగా స్వామి వారి పూజా కార్యక్రమాలకు సంబంధించిన పూజా సామాగ్రిని సర్పంచ్ బి మల్లేశ్వరి ఓబుల రెడ్డి దంపతులు తీసుకురాగా ఉభయకర్తలు ఆకుల శ్రీనివాసరెడ్డి దంపతులు , బోగిరెడ్డి వెంకటరమణారెడ్డి దంపతులు కార్యక్రమానికి సంబంధించిన సామాగ్రిని భాజా భజంత్రీలు మంగళ వాయిద్యాల మధ్య ఆలయానికి చేర్చారు. వీరు సమర్పించిన సామగ్రితో స్వామివారికి అభిషేక కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు జరిపించి స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి స్వామివారిని గరుడ వాహనంపై అధిష్టింప చేశారు. స్వామివారు పురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం



కలిగించి తమ కృపాకటాక్షములను అందజేస్తూ భక్తులను కటాక్షిస్తున్నారు .ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రముఖులు భక్తులు హాజరయ్యారు.

# కేంద్రంలో బీజేపీ... రాష్ట్రంలో టీడీపీ తద్యం-కర్నాటి ఆంజనేయ రెడ్డి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** రాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి, కేంద్రంలో బి జేపి పార్టీలే ఘన విజయం సాధించి ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తాయని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు కర్నాటి ఆంజనేయులు రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన అనంతసాగరంలో టిడిపి పార్టీతో కలిసి అయిన ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో జగన్ పాలనతో ప్రజలు విసుగు చెంది ఉన్నారని ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.రాష్ట్రంలోనూ బిజెపి పార్టీ సముచిత స్థానాలను గెలుచుకుంటుందని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు తిరుపతి నాయుడు, రాష్ట్ర నాయకులు కాకూరు నాగరాజు రెడ్డి, ఎంపీటీసీ రాపూరు సుజాతమ్మ, మెట్టుకూరు మనోజ్ కుమార్ రెడ్డి, మాకిరెడ్డి జనార్దన్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు వల్లూరు రాజేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోమ్మరాజు నరేంద్ర రాజు, బిజెపి నాయకులు సాంబశివరెడ్డి, సిహెచ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా టిడిపి ఎన్నికల ప్రచారం



అనంతసాగరం (మేజర్ న్యూస్) అనంతసాగరం మండలం సంజీవ్ నగర్ గ్రామం, గౌరవరం గ్రామాల్లో శుక్రవారం మండల టిడిపి అధ్యక్షురాలు మునగపాటి సునీత ఆధ్వర్యంలో జోరుగా ఎన్నికల ప్రచారం జరిగింది. ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆనం రామనారాయణరెడ్డిని గెలిపించాలని నియోజకవర్గ అభివృద్ధికి నాంది పలకాలని సునీత ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు, గౌరవరం సర్పంచ్ శాఖమూరు సుబ్బారావు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గూడూరు శ్రీకాంత్ రెడ్డి,రాట కొండ రామానాయుడు, శాఖమూరు ముసలయ్య నాయుడు, చంద్ర రాజయ్య, రా టకొండ కృష్ణమ నాయుడు, బోయపాటి రాజగోపాల్ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, గంగవరం నాగేశ్వరరావు, కొనీదిన ప్రసాద్ నాయుడు, జనసేన నాయకులు కంటే భరత్, బాలు, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

# కావలి అభివృద్ధికి ఈ బానిస సంకెళ్లు తెంచుకొని కదిలిరండి.

## నియోజకవర్గ ప్రజలకు పసుపులేటి సుధాకర్ పిలుపు.



కావలి మేజర్ న్యూస్:కావలి నియోజకవర్గ అభివృద్ధి కోసం బానిస సంఖ్యలను తెంచుకొని ప్రతి ఒక్కరు తనతో పాటు అడుగులు వేయాలని స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ పిలుపునిచ్చారు. స్వతంత్ర అభ్యర్థి . సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కావలి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలైన ఆర్ సి పాలెం, కొత్తపల్లి, సిరిపురం ప్రాంతాల్లో పసుపులేటి సుధాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పసుపులేటి కి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఎక్కడికక్కడ పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన పసుపులేటి సుధాకర్ గెలిపించుకు తీరుతామని స్పష్టం గ్రామీణ ప్రాంత వాసులు చేశారు. గడిచిన కొన్ని సంవత్సరాల కాలంగా తమ ప్రాంతాల్లో పసుపులేటి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని తామే స్వచ్ఛందంగా పసుపులేటిని గెలిపించుకు తీరుతామని ప్రజలు స్పష్టం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి స్వతంత్ర అభ్యర్థి అయిన పసుపులేటి సుధాకర్ ను ఆప్యాయంగా పలకరిస్తూ మీ వెంటే మేమున్నామంటూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ, కావలి నియోజకవర్గం కొంతమంది దోపిడి దారుల కబంద హస్తాల్లో నలిగిపోతుందన్నారు. ఎంతకాలం బానిస సంకెళ్లు కట్టుకొని బ్రతుకుతామని, ప్రతి ఒక్కరూ తమతోపాటు కలిసి అడుగులు వేసి తమను గెలిపిస్తే కచ్చితంగా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే 150 కోట్ల రూపాయల సొంత నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టబోతున్నామని ప్రకటించారు. గెలిచిన రోజు నుంచే ఈ కార్యక్రమాలన్ని మొదలుపెడతామనిప్రజల్లో వస్తున్న ఆదరణ అపూర్వంగా ఉందన్నారు. దేశంలోనే కావలి నియోజకవర్గాన్ని ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుపులేటి ఏం మరియు స్వతంత్ర అభ్యర్థి బలపరిచిన అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి నిడారంభంగా నామినేషన్.



## కావలి పట్టణ ప్రజలు ఆశీర్వదించాలని పిలుపు. పాల్గొన్న వంటేరు ,మాలేపాటి, బీద రవిచంద్ర.

కావలి మేజర్ న్యూస్: కావలి నియోజకవర్గం నుండి టిడిపి బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా శుక్రవారం మధ్యాహ్నం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ను దాఖలు చేసిన కావ్య కృష్ణారెడ్డి తన గృహము నుండి హంగులు లేకుండా సాధారణంగా బయలుదేరి కావలి ఆర్డిఓ కార్యంలో ఎన్నికల అధికారి ఆర్డిఓ సీనా నాయక్ మధ్యాహ్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా కావ్య కృష్ణారెడ్డి మరియు ఆయన కుమార్తె సంహిత నామినేషన్ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం విలేకరుల సమావేశంలో కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో కావలి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి, గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ మాల్యపాటి సుబ్బానాయుడు మాజీ శాసనసభలు గుంటూరు వేణుగోపాల్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు భరత్ కుమార్ జనసేన ఇన్చార్జి అలహరి సుధాకర్ రాష్ట్ర టిడిపి నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, బిజెపి కందుకూరి సత్యనారాయణ, సి వి సి సత్యం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవకాశమిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతాను.

**- చంద్రబాబు వస్తేనే రాష్ట్రాభివృద్ధి**

**- కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి**



బోగోలు మేజర్ న్యూస్:ఎమ్మెల్యేగా నాకు ఒక్క అవకాశం కల్పిస్తే కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానని, ప్రశాంత వాతావరణం నెలకొల్పుతానని కావలి టీడీపీ – జనసేన – బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బోగోలు మండలం జక్కేపల్లి గూడూరు, ఏబి కండ్రిక, నాగులవరం గ్రామాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలు అందజేస్తూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా నన్ను, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు అంతమొందించడానికి టీడీపీ కి ఓటు వేయాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరిగినా అది టీడీపీ హయాంలోనే జరిగిందన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కి సంపాదన పై మోజు తప్ప నియోజకవర్గం పై ప్రేమ లేదని విమర్శించారు. బీసీ లకు 34 శాతం రిజర్వేషన్ టీడీపీ కల్పిస్తే, వైసీపీ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నుండి సబ్సిడీలు, లోన్లు లేకుండా పోయాయన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రతాప్ రెడ్డి ఏమి చేశారో ఆలోచించాలన్నారు. ఎమ్మెల్యే మన ఆస్తులు దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని, అరాచక పాలనకు ముగింపు పలకడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడపడానికి చంద్రబాబు ముఖ్యమంత్రి గా రావలసిన అవసరం ఉందన్నారు. వైసీపీ కి ఓటేసి మరోసారి మోసపోవద్దని కోరారు. సంపద సృష్టించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే పెన్షన్ రూ.4000 ఇవ్వడం జరుగుతుందని, స్కూల్ కు వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, 18 ఏళ్ళు నిండిన ఆడ బిడ్డలకు నెలకు 1500 ఇవ్వడం, రైతులకు సంవత్సరానికి రూ.20000 అందజేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

# ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంపిణీ



సంగం(మేజర్ న్యూస్):సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో టీడీపీ నాయకులు ఆనం రంగ మయూర్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు.టీడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందా అంటూ ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జెండాదిబ్బ గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.రాబోయేది టీడీపి ప్రభుత్వమే ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు బాణా శ్రీనివాసులు రెడ్డి ,షేక్ బాబు, వేణు బాల, నారాయణ నాయుడు, పట్టాభిరామిరెడ్డి, నరేష్ ,పవన్ కుమార్ ,జనసేన నాయకులు భాను కిరణ్, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం

## కావ్య కృష్ణారెడ్డి పై నమ్మకం తో టిడిపి లో చేరిక.



బోగోలు మేజర్ న్యూస్:–బోగోలు మండలం జక్కేపల్లి గూడూరు కు చెందిన పేరం రఘురామ రెడ్డి, పొట్లూరి శ్రీను, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. జక్కేపల్లి గూడూరులో బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎన్ డిఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్ప తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ గత ఇదేళ్లుగా అభివృద్ధి లేదని, టీడీపీ తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి, సేవా కార్యక్రమాలు చేస్తున్న కావ్య క్రిష్ణారెడ్డి ని చూసి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు.

## వైసిపి ఎంపిటిసి సాధనాల మాధవ టీడీపీ లో చేరిక.

**- ఎంపిటిసి పదవికి, పార్టీకి రాజీనామా చేసి టీడీపీ లో చేరిక**

**- ఆయన వెంటే నడిచిన 50 కుటుంబాలు**



బోగోలు మేజర్ న్యూస్:–బోగోలు మండలం ఏబి కండ్రిక మాజీ సర్పంచ్, జక్కేపల్లి గూడూరు వైసీపీ ఎంపిటిసి సాధనాల మాధవ వైసీపీ పార్టీకి, ఎంపిటిసి పదవికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు.. ఆయనతో పాటు మరో 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. శుక్రవారం ఏబి కండ్రిక లో జరిగిన ప్రచార కార్యక్రమంలో కావలి టీడీపీ – జనసేన – బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎంపిటిసి గా ఉండి కనీస అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేసుకోలేకున్నామని, అందుకే అభివృద్ధి చేయగల తెలుగుదేశం ప్రభుత్వంలో చేరుతున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, బిజేపి మాజీ అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వర్లు,టీడిపి ప్రధాన కార్యదర్శి సుధీర్ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, చిలకపాటి వెంకటేశ్వర్లు, మాధవ రావు, కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, కాండ్ర రఘురామ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## సోమశిల దక్షిణ కాలువ పనులను పూర్తి చేయించింది మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబే..

### మాజీ మంత్రి సోమిరెడ్డి..

పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్.. మండల రైతాంగానికి శాశ్వతంగా సాగునీరందించే కండలేరు లిఫ్ట్ ఇరిగేషన్, సోమశిల దక్షిణ కాలువ పనులను పూర్తి చేయించింది మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే నని, వాటి వల్ల మండలానికి పునర్జన్మ వచ్చినట్లు అయిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మర్రిపల్లి సమీపంలో శనివారం చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో హెలిప్యాడ్ ను అబ్దుల్ అజీజ్, కన్నబాబుతో కలిసి పరిశీలించారు. అలాగే బహిరంగ సభ జరిగే గేట్ సెంటర్ కూడలి ప్రదేశాన్ని కూడా ఆయన పరిశీలించి, స్థానిక నాయకులు,అధికారులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులతో మాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జన్మదినమైన శనివారం రోజున పొదలకూరు మండలంలోని భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారన్నారు. తన జన్మ దినం రోజున పొదలకూరు మండలానికి పునర్జన్మ నిచ్చిన చంద్రబాబు నాయుడు రావడం మండల ప్రజానీకం చేసుకున్న అదృష్టమన్నారు. సర్వేపల్లి లోనే కాక రాష్ట్ర మొత్తం వైసిపి పై తిరుగుబాటు మొదలైందన్నారు. వాడవాడలా, వీధి వీధినా, ఇంటి ఇంటికి మన కోసం,మన పిల్లల భవిష్యత్తు కోసం పాటు పడే దార్శనికుడు చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. అలాగే టిడిపి నెల్లూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నిరంతరం, నిస్వార్థంగా ప్రజల కోసం పాటుపడి, పనిచేసే సోమిరెడ్డిని అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎవ్వరికీ భయపడనవసరం లేదని,బెదిరింపులకు ఎవరు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలన్నారు. నాలుగు గోళ్ళ మధ్య వేసే ఓటును ఎవ్వరూ చూడలేరని, అభివృద్ధి వైపు వేయాలని ఆకాంక్షించారు. ఈ దగా కోరు ప్రభుత్వాన్ని సాగనంపాలని చూసించారు. రాబోవు ఎన్నికల్లో గోవర్దన్ రెడ్డి పని గోవిందా ? అన్నారు . ఐదు సెకండ్లు ఆలోచించి ఓటు వేస్తే ఐదేళ్ల పాలనలో సోమిరెడ్డి ఎంతో అభివృద్ధి



చేస్తారన్నారు .మే 13వ తేదీ ఎప్పుడు వస్తుందా అని జనాలందరూ ఎదురు చూస్తున్నారని, ఈ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు ఇంటికి సాగనంపుదామా !, జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడెప్పుడు గద్దించదామని ఆలోచిస్తున్నారన్నారు. ఆ కసి తీరేలా వైసీపీ ని వ్యతిరేకించి, ఈసారి ఎన్డీఏ కూటమికి ఓట్లు వస్తాయన్నారు. చంద్రబాబు జన్మదినమైన శనివారం పొదలకూరు మండలానికి సర్వేపల్లి నియోజకవర్గానికి రావడం ఆనందంగా ఉందన్నారు .ఎన్డీఏ అభ్యర్థి అయినా ఎంపీ వరప్రసాద్ ను, అలాగే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మిసురేంద్ర, మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు , బక్కయ్య నాయుడు, పులిపాటి వెంకటరత్నం నాయుడు, యత్తపు.వెంకట రెడ్డి,దేవరం.అమర్ నాథ్ రెడ్డి,బిల్లు.సుందరయ్య, కాకులూరు. చిన్నా,రాజశేఖర్ రెడ్డి,దర్శి.విజయబాబు,అరుణమ్మ,మస్తానమ్మ, వెంపులూరు రామకృష్ణ గౌడ్ , అయోధ్య రామయ్య గౌడ్,బోగోలుభాస్కర్ రెడ్డి, అలుపూరు శ్రీనివాసులు, ఖాదర్ బాషా, మస్తాన్ బాషా, పిస్నెల.ప్రభాకర్, ముద్దు.బాబు, వెంకటరమణయ్య, కందే సురేష్ ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

### ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి..



పొదలకూరు (సూర్యా) మేజర్ న్యూస్.మండలంలోని సూరాయపాలెం గ్రామం కనుపూరు కాలువలో గురువారం సాయంత్రం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### బీజెపి నేతల ఇంటింటా ప్రచారం



ఆత్మకూరు, మేజర్ న్యూస్ : శుక్రవారం ఆత్మకూరు టౌన్ లోని ప్రియదర్శిని నగర్ టెంకాయ తోపు ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ టౌన్ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో ఎన్డీఏ బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి గారికి ఓట్లు వేయవలసిందిగా ఇంటింటి ప్రచారం నిర్వహించినారు ఈ ప్రాంతాల ప్రజల నుంచి అపూర్వ స్పందన రావడం మాకెంతో సంతోషాన్ని ఆనందాన్ని కలిగించిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజెపి సీనియర్ నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, కారటంపాటి సుధాకర్, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు జనసేన పార్టీలో చేరిక

### - స్వాగతించిన జనసేన నగర అధ్యక్షుడు సుజయ్‌బాబు

నెల్లూరు :(మేజర్ న్యూస్)నెల్లూరు నగరంలోని 24వ డివిజన్‌కు చెందిన పలువురు శుక్రవారం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు వారికి జనసేన పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. డివిజన్‌కు చెందిన షేక్ నాగూర్ బాబు ఆధ్వర్యంలో అరుణ్ ప్రకాష్‌తో పాటు దేవ , మురళి , ముని ,మోహన్ 30 కుటుం బాలు జనసేనలో చేరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విధి విధానాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతూ మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూడమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో ముమ్మరంగా పాల్గొని





అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర నాయకులు శనివారపు అజయ్ బాబు , రమేష్ , వెంకీ తదితరులు పాల్గొన్నారు

### నెల్లూరు జిల్లాకు వ్యయ పరిశీలకులు



నెల్లూరు, (మేజర్ న్యూస్)2024 సాధారణ ఎన్నికలు తిరుపతి పార్లమెంటు వ్యయ పరిశీలకులుగా నియమితులైన పరదీప్ కుమార్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కలెక్టర్ వారి ఛాంబర్ లో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ మహాత్మా గాంధీకి సంబంధించిన పుస్తకాన్ని పరదీప్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై వీరు పరస్పరం చర్చించారు.

## ప్రజల మధ్యనే వీపీఆర్ జన్మదిన వేడుకలు

### - ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి

నెల్లూరు ( మేజర్ న్యూస్)నెల్లూరు సిటీ నియోజకవర్గం 8వ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , పొంగూరు నారాయణ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువగా పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్నారని, ఏ ఇంటికి వెళ్లినా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , నారాయణ పై అభిమానం వెల్లువలా కనిపిస్తోందని అన్నారు. ప్రజల మధ్యనే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిపి మిఠాయిలు పంచుకున్నారు. వీపీఆర్ ప్రజల నుండి కాని, ప్రభుత్వం నుండి కాని ఒక్క రూపాయి ఆశించే వ్యక్తి కాదని, తాను కష్టపడి నిర్మించుకున్న వ్యాపార సముదాయంలో ఇప్పటికే కొన్ని వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నారని, జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేసారని గుర్తు చేశారు. నారాయణ గారు కూడా దేశ వ్యాప్తంగా విద్యాసంస్థలను



నెల కొల్పి వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారని, లక్షలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దారని అన్నారు. వీరిరువురిని గెలిపించుకుంటేనే నెల్లూరు నగరం సమగ్ర అభివృద్ధి చెందుతుందనే ధీమా ప్రజల్లో ఏర్పడిందని, ప్రజలందరి ఆశీస్సులతో అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీపీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అజీజ్

నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని మాగుంట లేఔట్ లో గల వారి నివాసంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ వేమిరెడ్డికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవాలని ఆకాంక్షించారు.

# నెల్లూరు రూరల్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోటంరెడ్డి నామినేషన్







**.. నిరాడంబరంగా నామినేషన్ దాఖలు**

**.. హాజరైన టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ మేయర్ భాను శ్రీ**

**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ మేయర్ భానుశ్రీ తో కలిసి నగరంలోని ఆర్టీవో కార్యాలయంలో నిరాడంబరంగా నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి మొలలకు ఆయన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నామినేషన్ నిరాడంబరంగా జరిగిందని బలబలాలు చూపించాల్సింది నామినేషన్ లో కాదని ప్రజల గుండెల్లో స్థానం ఉంటే గెలుపు తథ్యమని అన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉండే వ్యక్తి అని రూరల్ నియోజకవర్గం ప్రజలందరూ తమ ఆశీర్వాదాలు అందజేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలందరూ ఎంతో ఒత్తిడితో వైసిపి నాయకులను, పార్టీని ప్రేమిస్తున్నారో నోటిఫికేషన్ వచ్చిన అనంతరం తెలిసిందని. వైసిపి నాయకులు సైతం తండోప తండాలుగా తెలుగుదేశం పార్టీలోకి వలస వస్తున్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు నాయుడు, టీడీపీ, ఎన్డీయే కూటమితోనే సాధ్యమని ప్రజలు నిర్ధారించుకున్నారని అన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. కుడుముల చిరంజీవి గౌడ్, ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

# అభ్యర్థుల వ్యయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి






**స్వేచ్ఛగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణే ధ్యేయం**

**నెల్లూరు పార్లమెంటు వ్యయపరిశీలకులు ప్రసాద్ దత్తాత్రేయ**

**నెల్లూరు (మేజర్ న్యూస్)** 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేయుచున్న అభ్యర్థుల ఖర్చులపై ప్రత్యేక దృష్టిపెట్టాలని నెల్లూరు పార్లమెంటు వ్యయపరిశీలకులు జి ప్రసాద్ దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోలు సెంటర్‌లో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో వ్యయ పరిశీలకులు ప్రసాద్ దత్రాత్రేయ, కంచన్ రామ్ మీనా, జోతిమోయ్ బ్కెలంగ్ జిల్లా కలెక్టర్ హరి నారాయణన్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంటు వ్యయపరిశీలకులు ప్రసాద్ దత్తాత్రేయ మాట్లాడుతూ స్వేచ్ఛగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థుల జమాఖర్చులు లెక్కించేందుకు అసిస్టెంట్ ఎక్స్‌పెండిరచర్ల పాత్ర చాలా కీలకమన్నారు. అభ్యర్థుల నామినేషన్ల ర్యాలీలు, ప్రచార ఖర్చులను పూర్తిగా వీడియోగ్రఫి చేసి ఖర్చులను లెక్కించాలన్నారు. ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్‌లో ఆధారాలు చాలా ముఖ్యమని, ప్రతి ఆధారాన్ని సేకరించాలన్నారు. బ్యాంకు లావాదేవీలు, అనుమానిత లావాదేవీలు, యూపిఐ ట్రాన్స్‌క్షన్స్‌పై ప్రత్యేక నిఘాపెట్టి పరిశీలించాలన్నారు. జిల్లాలో జిల్లా ఎన్నికల అధికారి, అధికారుల పనితీరు చాలా బాగుందన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ చాలా బాగుందని, ఇదేస్ఫూర్తి కొనసాగించాలని సూచించారు.

తొలుత జిల్లాలో ఎన్నికల ప్రక్రియకు చేపట్టిన కార్యక్రమాలు, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, పోలీసు వివిధ బృందాల పనితీరును కలెక్టర్ హరినారాయణన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వ్యయ పరిశీలకులకు వివరించారు. అలాగే ఓటింగ్ శాతం 85శాతంకు పెంచేలా ఓటరు చైతన్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించినట్టు చెప్పారు.

**ఎక్సైజ్, జీఎస్టీ బృందాలు కీలకంగా పనిచేయాలి : కలెక్టర్**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టి బృందాలు డ్కెనమిక్‌రోల్ పోషించాలని, ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఎక్సైజ్, జీఎస్టీ బృందాలు చాలా కీలకంగా పనిచేయాలని, మద్యం అక్రమ నిల్వలపై ఇంటెలిజెన్స్ పోలీసులు దృష్టి పెట్టాలన్నారు. ప్రతి నామినేషన్ ర్యాలీని వీడియోగ్రఫీ చేసి ఖర్చులను అభ్యర్థుల ఖాతాలో నమోదు చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారులు ఫ్లయింగ్, ఎస్ఎస్‌టి బృందాల పనితీరుపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, ఎఎస్పీ సౌజన్య, రిటర్నింగ్ అధికారులు వికాస్, సేదు మాధవన్, విద్యాధరి, చిన్నఓబులేసు, మలోల, శీనానాయక్, మధులత, డిఆర్‌వో లవన్న, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

**ఎన్నికల నియమాలని తప్పనిసరిగా పాటించాలి**

**ఇంతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో రూ.50 వేలకు మించి తీసుకెళ్లరాదు**

**తమ సిబ్బంది జరిపిన దాడుల్లో రూ.6,17,500 నగదు స్వాధీనం**

**398 మద్యం బాటిళ్ళు సీజ్**



**నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్)**ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా అందరూ పాటించాలని జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ సూచించారు. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో రూ.50 వేలకు మించి తీసుకు వెళ్ళరాదని ఆయన తెలియజేశారు. ఒకవేళ అవసరాల రిత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాలని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఈ క్రమంలో జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్ట్ లలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రసీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నరూ .6, 17,500 నగదు తో పాటు 398 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. శుక్రవారం తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న వివరాలు ...కావలి 1 టౌన్ పరిధిలో 4,00,000, బాలాజీ నగర్ పరిధిలో 2,13,000నగదు, కావలి 1 టౌన్ పరిధిలో 655 టీ కప్ సెట్స్ , పోర్ట్ పరిధిలో ఒకరిని అదుపులోకి తీసుకొని .4500 నగదు, అదేవిధంగా మద్యం వివరాలు....బాలాజీ నగర్ పరిధిలో-15, ముత్తుకూరు-15, బిట్రగుంట-10, అల్లూరు-10, దగదర్తి-11, ఉదయగిరి-10, ఆత్మకూరు-26, మర్రిపాడు-10, రాపూరు-20, కలువాయి-18, పేట-50, కలిగిరి-11, దుత్తలూరు-11, జలదంకి-11, కండలేరు-20, చేజెర్ల-10 మరియు ఎస్ ఈ బి 143 మద్యం బాటిల్స్ లను సీజ్ చేయడం జరిగింది. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే సి-విజిల్ యాప్ ను సంప్రదించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు.

**తనిఖీలు ముమ్మరం చేయండి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్**



**నెల్లూరు,( మేజర్ న్యూస్ )** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులు, ఇతర ప్రధాన మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు.

శనివారం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాత్రివేళల్లో కూడా తనిఖీలను ముమ్మరంగా చేపట్టి అక్రమంగా రవాణా అవుతున్న వాటిని సీజ్ చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వివిధ వస్తువుల పంపిణీ పై దృష్టి పెట్టాలన్నారు. గూడ్స్ వెహికల్స్, కంటైనర్లను, లారీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈనెల 18న నామినేషన్లు ప్రారంభమైనప్పటి నుంచి ఖర్చులన్నీ ఖర్చులన్నీ అభ్యర్థుల ఖాతాలో నమోదు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నోడల్ అధికారులు అందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, డిఆర్ఓ లవన్న, నోడల్ అధికారులు బాపిరెడ్డి, పద్మావతి, కన్నమ నాయుడు తదితరులు ఉన్నారు.